## బాలబాలికల రక్షణపై ఆర్డిటి అవగాహన కార్యక్రమం



యాడికి, మే 19 (అనంత ప్రభ)

యాడికి మండలం పెద్దపేట గ్రామంలో తాడిపత్రి ఏరియాకు చెందిన ఆర్‌డీటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికలు, బాలురకు రక్షణ, విద్యా హక్కులు మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నిరోధక చట్టం పోక్సో చట్టం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల భద్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, సమాజంలో పిల్లల హక్కులు వంటి అంశాలను

ఆర్ డి టి యాడికి కోఆర్డినేటర్ ఆంజనేయులు వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పిల్లలపై జరిగే వేధింపుల నుంచి రక్షణకు పోక్సో చట్టం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్ మల్లీశ్వరి పాల్గొని చిన్నారుల ఆరోగ్యం, భద్రతపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 21 వ పెళ్లిరోజు సందర్భంగా శ్రీ సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామికి పూజలు జరిపించి దర్శించుకున్న బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, మే 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి చుక్కలూరు రోడ్డు బ్రిడ్జి పక్కన అతి పురాణతమైనటువంటి శ్రీ సాల గ్రామ వైద్య అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రెటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి దంపతులు 21 వ పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో స్వామివారికి అర్చకులు అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులను ఆశీర్వదించి శేష వస్త్రం కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## కూడేరు లో "నేడు భూరీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్" కార్యక్రమం



కూడేరు, మే19 (అనంత ప్రభ)

కూడేరు గ్రామ రెవిన్యూ నందు కూడేరు గ్రామానికి సంబంధించి రీసర్వే కార్యక్రమం బుధవారం 20-5-2026 తేదీన ఈ క్రింద తెలుపబడిన సర్వే నంబర్లకు రీ సర్వే బృందం హాజరై 104,105,118, సర్వే నంబర్ కు గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహిస్తారు. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది. రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు గ్రామ రీసర్వే బృందానికి కచ్చితంగా భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ అంద చేయాలని గ్రామ సర్వేయర్ సుజాత తెలిపారు

## శ్రీ గుండు నాగప్ప స్వామి వారోత్సవాలలో గంగపూజ నిర్వహించిన మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి



కూడేరు, మే 19 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు,చోళసముద్రం గ్రామాల మధ్య వెలసిన శ్రీ గుండు నాగప్ప స్వామి దేవస్థానం నందు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తుల సౌకర్యార్థం తాగునీటిని అందించేందుకు చోళసముద్రం మాజీ సర్పంచ్ వడ్డే రమాదేవి ఇటీవల త్రాగునీటి ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం సందర్భంగా శ్రీ గుండు నాగప్ప స్వామి వారోత్సవాలలో భాగంగా ప్రత్యేక గంగపూజలు నిర్వహించిన అనంతరం మాజీ సర్పంచ్ చేతుల మీదుగా త్రాగునీటి ట్యాంకును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్వామి వారి ఆలయం నందు భక్తులకు పెద్ద ఎత్తున ప్రత్యేక అన్న ప్రసాద్ కార్యక్రమాలను నిర్వహించారు. పిదప రాత్రి 8:00 గంటలకు ఆలయ సన్నిధిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా కొప్పులకొండ గ్రామం భజన మండలి వారు, పి నారాయణపురం భజన మండలి, చోళసముద్రం మరియు కొర్రకోడు భజన మండలి వారిచే ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు

## భూముల ధరలపై రైతుల డిమాండ్ కు ప్రభుత్వ ప్రతిపాదన మధ్య తేడా





యాడికి, మే 19 (అనంత ప్రభ)

యాడికి మండలం చింతలాయపల్లె గ్రామ సమీపంలోని శ్రీ కొత్త రాయుని స్వామి ఆలయంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించిన భూముల ధరలపై సమావేశం నిర్వహించారు. ఏపీ జెన్కో ఆధ్వర్యంలో చింతలాయపల్లె,కుందనకోట గ్రామాల మధ్య దాదాపు 914 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియ జరిగింది. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఆర్డిఓ శ్రీనివాసులు, తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టా భూములు కలిగిన రైతులు తమ భూములకు ఎకరానికి రూ.30 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అయితే ప్రభుత్వం తరపున అధికారులు ఎకరానికి రూ.12 లక్షల వరకు మాత్రమే పరిహారం అందించగలమని స్పష్టం చేశారు. దీంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించారు. భూముల మార్కెట్ విలువను దృష్టిలో ఉంచుకొని న్యాయమైన పరిహారం ప్రకటించాలని రైతులు పట్టుబట్టారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ధరలకు రైతులు అంగీకరించలేదు. చివరకు రైతులు, అధికారుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, ఎస్ఐ గోపాల్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రైతుల భూ సేకరణ సమావేశంలో ప్రత్యేక వైద్య శిబిరం



యాడికి, మే 19 (అనంత ప్రభ)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు యాడికి మండలము చింతలాయపల్లి గ్రామ సమీపములోని శ్రీ కొత్తరాయుని స్వామి ఆలయ సమీపంలో రైతుల భూ సేకరణ సమావేశం సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. శిబిరంలో గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నిల్వ నీరు ఉండకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం జీనత్, ఎం.ఎల్.హెచ్.పి భాగ్య, ఆశా కార్యకర్తలు సుభాషిని, మాధవి, శ్రీలక్ష్మి, రంగమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

## పెట్రోల్--డీజిల్ ధరల సమస్య కేంద్రానికి సంబంధించినది... రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు తగవు


## వైఎస్సార్సీపీ నాయకుల తీరును తీవ్రంగా ఖండించిన గడ్డా ఫక్రుద్దీన్



ఆదోని, మే 19 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో టీడీపీ ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వైఎస్సార్సీపీ నాయకులు ఎన్డీఏ ప్రభుత్వం, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ప్రభుత్వంపై అపోహలు సృష్టించేందుకు వైఎస్సార్సీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలను పట్టించుకోని వారు ఇప్పుడు ప్రజల సమస్యలు గుర్తుకొచ్చినట్లు నటించడం హాస్యాస్పదమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ నిర్మాణం చేసి అభివృద్ధికి నాంది పలికారని గుర్తుచేశారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పూర్తి దిశగా వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే కియా, సోలార్ ప్లాంట్లు, టెక్స్టైల్ పరిశ్రమలు, గూగుల్ డేటా సెంటర్ వంటి భారీ ప్రాజెక్టులతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో బుల్లెట్ తయారీ కంపెనీలు, రఫేల్ యుద్ధ విమానాలకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వంపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు ఇవ్వడం వైఎస్సార్సీపీ నాయకుల నిరాశను చూపిస్తోందన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం తమకు మేలు చేస్తుందో గమనిస్తున్నారని, అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నాయకత్వానికి మద్దతుగా తీర్పు ఇచ్చారని తెలిపారు. వైఎస్సార్సీపీ కేవలం 11 సీట్లకే పరిమితం కావడం ప్రజల తీర్పేనని, ఇప్పటికైనా విమర్శలు మానుకుని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. అదే మొండి వైఖరి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ స్థానాలు కూడా కోల్పోయే పరిస్థితి వస్తుందని గడ్డా ఫక్రుద్దీన్ వ్యాఖ్యానించారు.

## శింగనమల మండలం నాగులగుడ్డం తాండ గ్రామంలో ఎండిపోతున్న సినీ తోటలని పరిశీలించిన వైసిపి రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రెటరీ బొమ్మన శ్రీరామ్ రెడ్డి వీరాంజనేయులు



శింగనమల, మే 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగులగుడ్డం తాండ గ్రామంలో ఎండిపోతున్న సినీ తోటలని పరిశీలించిన వైసిపి రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రెటరీ బొమ్మన శ్రీరామ్ రెడ్డి వీరాంజనేయులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పరిస్థితి చూస్తుంటే చాలా బాధగా ఉంది. అన్నదాతలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని నమ్మే వైఎస్సార్‌సీపీ కుటుంబం నుంచి, మా నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి తరపున మిమ్మల్ని పరామర్శించడానికి వచ్చాం. మీరు పడిన కష్టాన్ని (పంట నష్టం / ఆర్థిక సమస్యలను) నేను స్వయంగా చూశాను.ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇస్తున్న హామీలను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు ఈ దుస్థితిలో మీకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు మీరు ఏమాత్రం అధైర్యపడకండి అలానే మీ కుటుంబానికి, కష్టానికి మా వైసిపి ఎప్పుడూ తోడుగా ఉంటుంది. జరిగిన నష్టంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, మీకు అందాల్సిన పరిహారం అందేలా మా వంతు పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలోఎన్.వి.నారాయణ.మండల పబ్లిక్.సిటీ వింగ్ అధ్యక్షులు దాసరి వెంకటరమణ జిల్లా ఎస్ఎస్సిఎల్ అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్ లలితా కళ్యాణి భాస్కర్ రెడ్డి ఆది రైతులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నంత కు కృతజ్ఞతలు తెలియజేసిన జేసీ నారాయణ



అనంతపురం, మే 19 (అనంత ప్రభ)

గార్లదిన్న మండలం ముకుందాపురం కు చెందిన జే.సి. నారాయణ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియమితులైన సందర్భంగా అనంతపురం నగరంలోని హెచ్చెల్సీ కాలనీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహ్మద్ వాసిం, పార్టీ జిల్లా ప్రధనకార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అశోక్, నాయకులు రామచంద్ర, శ్రీనివాసులు, యల్లప్ప, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు

## జల ధార- జలహారతి పనులను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు



ఆత్మకూరు, మే 19 (అనంత ప్రభ)

ఆత్మకూరు నందు జలధార జల హారతి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను మంగళవారం రోజున ప్రభుత్వ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీరు వృధా కాకుండా ఎక్కడికక్కడ ఇంకెలా చూసుకోవడం మరియు నీటి వనరులకు వచ్చే ఫీడర్ చానల్స్ మొదలైనవి పూర్తి ఉపయోగం లోనికి తీసుకొని రావడం మరియు చెరువులు కుంటలు చెక్ డాములు మినీ పర్కులేషన్ ట్యాంక్ నందు నీటినిలువ పెంచడం అనే లక్ష్యంతో నూరు (100) రోజులపాటు జరుగుతుంది అని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. మండల అధికారులకు ఇంకా ఏవైనా పనులు కావాల్సి ఉన్న పంచాయతీ అధికారులకు, మండల అధికారులకు తెలియజేసిన వాటిని కూడా ప్రణాళిక నందు చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షకీలా బేగం, ఏపీడి చెన్నకేశవ, ఎంపీడీవో జీ. లక్ష్మీనరసింహ, ఏపీవో వెంకటనారాయణ, ఈసీ బబ్లు, టెక్నికల్ అసిస్టెంట్ టి ఏ ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి సింగనమల మండలం కళాకారుల ప్రెసిడెంట్ గా బి తిరుపాల్ నాయక్ ఎంపిక



శింగనమల, మే 19 (అనంత ప్రభ)

ఈ సందర్భంగా కళాకారుల ప్రెసిడెంట్ బి తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి తనకు కళాకారుల ప్రెసిడెంట్ గా పదవిని అప్పజెప్పినందుకు జగన్మోహన్ రెడ్డి కి సింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అలానే పల్లె గ్రామాలలో డ్రామాలు అనేక వేషధారణలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న బి తిరుపాల్ నాయక్ మండల కి కళాకారుల ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అలానే అంతరించిపోతున్న కళాకారుల పట్ల ప్రభుత్వాలు గుర్తించే విధంగా తాము ఎంతో కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎంపికైన సింగనమల మండల కళాకారుల ప్రెసిడెంట్ బి తిరుపాల్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు

## బీసీ కాలనీ నందు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న ప్రత్యేక అధికారులు



ఆత్మకూరు, మే 19 (అనంత ప్రభ )

ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రత్యేక అధికారులు బీసీ కాలనీ నందు ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వేసవి త్రాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ నందు మండల అభివృద్ధి అధికారులు ప్రజలకు ఎటువంటి తాగునీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసున్నారు



